ఆడపిల్లలు - అరవై వజ్రాలు

శశిభూషణ్

కైరో నగరం శివార్లలో నైల్ నది ఒడ్డున అభిసారికలా కన్పిస్తున్నదా భవనం. దాని చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వేరే ఇళ్ళు లేవు.

భవనం లోపల......

విశాలమైన ఓ గదిలో- సగం గదిని ఆక్రమించుకున్న పట్టు పరుపుమీద సుఖాసీనుడై వున్నాడు కైసర్ జమీల్. ప్రక్కనే అతని బాడీగార్డ్ బహుదూర నిలబడున్నాడు. వారికెదురుగా ముగ్గురు పురుషులు, ఒక స్త్రీ ఇరుప కుర్చీలలో కూర్చున్నారు.

రాత్రి ఎనిమిది గంటలు దాటి ఎనిమిది నిముషాలైంది. ఆ గదిలోని ప్రతి అంగుళంలోను మహమ్మదీయ

సంస్కృతి వుట్టిపడుతోంది. గదిలో పసుపు ఆక్రమించిన నేల మినహా మిగిలిన భాగమంతా ఎర్రటి తివాసీ పరచబడుంది. దానిమీద కంచు పూల కుండీ, దానిలో రకరకాల పూల గుత్తులు! మరొకవైపున్న బల్లమీద గుబాళిస్తున్న అగరొత్తుల కుండీ వుంది.

ఈజిప్ట్‌లో పేరు మోసిన స్మగ్లర్... కైసర్ జమీల్. ప్రభుత్వాన్ని, ప్రజలను మోసగించటానికి నూనెల వ్యాపారం సాగిస్తున్నాడు. అతని సిరిసంపదల విలువ ఈజిప్ట్ మొత్తంలో ఎవరికీ తెలియదు. చివరికి అతనికే తెలియదు. మల్టీ మిలియనీర్.

కైసర్ జమీల్ పెదవులు కదిలాయ్.

"నేడు మనం చూస్తున్న అన్ని వజ్రాలతోబాటు కోహినూర్ డైమండ్ సైతం భూమిలోంచి త్రవ్వబడి తీయబడిందే. ఆఫ్‌కోర్స్- ఆర్టిఫిషియల్ వజ్రాలు లేవని కాదు. ఉన్నాయ్. కాని, అసలు వజ్రాల్లా ఇవి విలువ సంతరించుకోలేవు. భూమిలో లభించే ముడి వజ్రం చూడటానికి వింతగా వుంటుంది. నల్లటి గట్టి మట్టిబెడ్డలా అనిపిస్తుంది. దాన్ని శుభ్రపరచి, సానబెట్టి, పలకలు, కోణాలు చెక్కి వజ్రంగా-విలువైన మెరిసే రాయిగా రూపొందించటం ఒక కళ.

వజ్రాల విలువ ఎక్కువగా కేరట్లమీద ఆధారపడి వుంటుంది. కేరట్లు పెరిగే కొద్దీ వజ్రం ఖరీదుకూడా పెరుగుతుంటుంది."

"జస్ట్... ఈ వజ్రాన్ని చూడండి..."

ప్రక్కనే వున్న ముఖమల్ బాలీసును వెనక్కి తోసి, దాని క్రిందున్న దంతపు పెట్టెను అందుకున్నాడు జమీల్.

పెట్టె తెరిచి, లోపల్నించి ఓ వజ్రాన్ని తీసి బహుగుణ కందించాడు.

వజ్రం చేతులు మారింది.

"ఈ వజ్రం విలువ ఎంత వుండొచ్చు?" అడిగాడు జమీల్ ట్రాక్స్‌ని మార్చి మార్చి చూస్తూ.

"పదివేల పౌండ్లు చేస్తుందేమో!" అన్సారీ అన్నాడు.

"నో! ఇది అంత ఖరీదు చెయ్యదు" ఖయ్యాం నిశ్చయంగా అన్నాడు.

ట్రంబుల్ వజ్రాన్ని పరీక్షించాడు. "దీని విలువ పాతికవేల ఈజిప్ట్ పౌండ్లకు సమానంగా వుంటుంది. డిసీజ్ ట్రూ."

వజ్రం ఆఖరుకు బాతోరి చేతికొచ్చింది. వెంటనే వజ్రాన్ని కైసర్ జమీల్ ముందు పరుపుమీద పడేలా విసిరిందామె.

"మిస్టర్ జమీల్! వజ్రాలకు సానబెట్టి ప్రకాశింపజేయటం కంటే కష్టం వాటికి విలువ కట్టడం. ఫోర్-సి థియరీ వుంది. కలర్, క్లారిటీ, కట్ అండ్ కారట్. అంటే రంగు, స్వచ్ఛత, కోత, వన్నె అన్నమాట. ఈ నాలుగు లక్షణాలను దృష్టిలో వుంచుకొని వజ్రాలకు వెల నిర్ణయిస్తుంటారు. నా అంచనా పొరపాటు కాకుంటే ఆ వజ్రం విలువ లక్ష పౌండ్లు వుండి వుండాలి!"

బాతోరిని కళ్ళతోనే అభినందించాడు కైసర్ జమీల్. "బేబీ! యు ఆర్ కరెక్ట్."

బహుగుణ మినహా మిగిలిన ముగ్గురు మగవాళ్ళు ఆశ్చర్యపోయారు.

జమీల్ తిరిగి ప్రారంభించాడు. "ఇలాంటి వజ్రాలు

ఒక దీవిలో మరో యాభైలొమ్మిది వున్నాయ్. అవి ఆ దీవిలో ఎందుకున్నాయో చెబుతాను వినండి.

భారతదేశంలో రెండవ పారిశ్రామిక నగరంగా బొంబాయి ప్రసిద్ధిచెంది వున్నది. ప్రపంచంలో కెల్లా వజ్రాల వ్యాపారం 'అమస్టర్ డామ్'లో అధికంగా సాగుతుంది. అక్కడ మెరుగుపెట్టబడిన వజ్రాలు ప్రపంచం నలుమూలలకు చేరుతుంటాయ్.

అమ్స్టర్ డామ్ తర్వాత వజ్రాల వ్యాపార కేంద్రంగా పేర్కొనదగిన నగరం 'బాంబే'.

బొంబాయిలో అధిక సంఖ్యలో స్మగ్లర్స్ జీవిస్తూ వుండి వుండటమే అందుకు కారణం అయివుండొచ్చు.

ఒకప్పుడు బహుగుణని ఆదరించిన స్మగ్లర్ 'మంగళ్ పాండే' బాంబేలోని చెంబూర్ లో నివశించేవాడు. స్మగ్లింగ్ లో అతను రెండు చేతులా సంపాదించాడు. అతని కీర్తి దేశదేశాలకూ ప్రాకింది.

భారత ప్రభుత్వం 'మిసా'ని అమలులో పెట్టి, దేశంలోని స్మగ్లర్స్ని, బ్లాక్ మార్కెటీర్స్ని, యాంటీ సోషల్ ఎలిమెంట్స్ని ఏరివెయ్యటం ప్రారంభించగానే హడలి పోయాడు మంగళ్ పాండే. దేశంలోని స్మగ్లర్లు ఒక్కొక్కరే ప్రభుత్వానికి పట్టుబడటమో, లొంగిపోవటమో జరగటం ప్రారంభించేసరికి మరింతగా బెదిరిపోయాడు.

అప్పట్లో మంగళ్ పాండేకి బాడీగార్డ్ గా వుండేవాడు బహుగుణ.

దూరదృష్టితో భారతదేశం వదిలెయ్యటానికి నిర్ణయించుకున్నాడు పాండే. తన సంపదనంతా వజ్రాల్లోకి మార్చుకున్నాడు. మొత్తం అరవై వజ్రాలు. అనుచరుల్ని

వదిలేశాడు. భార్యను, బాడీగార్డ్‌ని మాత్రం తీసుకొని, ఓ మోటర్ బోట్‌లో ప్రయాణమయ్యాడు బొంబాయి తీరం నుంచి.

ఈజిప్ట్ చేరాలని...ఐ మీన్-ఇక్కడకు చేరి, నా సహాకారంతో కొత్త జీవితం ప్రారంభించాలని పాండే ప్లాన్ వేసుకున్నాడు.

బోట్ రెడ్ సీలోకి ప్రవేశించింది. ప్రయాణం సుఖంగానే సాగింది మరో ఐదు రోజులు.

సముద్రయానంలో ఎదురయ్యేవి రెండు ప్రమాదాలు మాత్రమే. మొదటిది: తుఫాను బెడద. రెండవది: సముద్రపు దొంగల తాకిడి. నావికులకు తెల్సినంతవరకు సముద్రయానంలో ఎదురయ్యే ఘోర ప్రమాదాలు ఇవి రెండు మాత్రమే.

మంగళ్ పాండేని రెండవ ప్రమాదం చుట్టుముట్టింది. అప్పటికే చిన్న చిన్న ప్రమాదాలను ఎదుర్కొని బాగా అలసిపోయివున్నాడతను. అర్ధరాత్రిపూట హఠాత్తుగా బోట్‌ని చుట్టుముట్టిన సముద్రపు దొంగల్ని ఎదుర్కొన లేకపోయాడు. అలా అని లొంగిపోనూ లేదు.

ఫైరింగ్ జరిగింది.

సముద్రపు దొంగల్లో ఒకడు చనిపోయాడు. పాండే శరీరంలో రెండు బుల్లెట్లు జొరబడ్డాయ్.

దొంగల నాయకుడు పాండే అర్ధాంగిని బంధించాడు' తన అనుచరుని ప్రాణాలు పోయినందుకు బదులుగా, పాండే భార్యను స్వాధీనపర్చుకున్నాడు.

ఏం చెయ్యలేకపోయాడు పాండే.

బోట్ అంతా గాలించారు దొంగలు. పాండే దాచిన

వజ్రాలు వారికి చిక్కలేదు. అసలు ఆ వజ్రాల సంగతి ఆ దొంగలకు తెలియదు.

బహుగుణని, పాండేని బోట్‌లోనే వదిలి, పాండే భార్యను, దుస్తుల్ని, ఆహారపదార్థాలను, తుపాకుల్ని తీసుకొని చిన్న చిన్న డింగీల్లో వెళ్ళిపోయారు సముద్రపు దొంగలు.

యజమాని గాయాలకు మందు రాసి, కట్టుకట్టాడు బహుగుణ. చేసేది లేక ఈజిప్ట్ వైపు ప్రయాణం ప్రారంభించారు ఇద్దరూ.

మర్నాడు తుఫాన్ మొదలైంది.

వారి ఇష్టప్రకారం కాకుండా తుఫాన్‌లో చిక్కిన బోట్ చిన్న దీవిని చేరింది. గుడ్డిలో మెల్ల మేలని సంతోషించి, తుఫాన్ తగ్గిన తర్వాత తిరిగి ప్రయాణం సాగించాలనే వుద్దేశంతో, బోట్‌ని తీరంలో వదిలి, ఇద్దరూ దీవి మీదకు చేరుకున్నారు. ఓ చెట్టు తొఱ్ఱలో తల దాచుకున్నారు.

అక్కడ మళ్ళీ ఎదురైంది ప్రమాదం.

తుఫాను నిల్చిపోయిన వెంటనే తొఱ్ఱలోంచి బయటికి వచ్చారు ఇద్దరూ. వస్తూనే తమ్ము చుట్టు ముట్టుకున్న బార్బేరియన్స్‌ని చూసి ప్రాణాలమీద ఆశ వదులుకునేశారు.

పాండే ఆధీనంలో నున్న వజ్రాలు ఆటవికుల స్వాధీనం అయ్యాయ్.

పాండే, బహుగుణ ఆటవికులకు బందీలుగా చిక్కారు. పాండే గాయాలకు ఆటవికులు ఏవో మందు రాశారు. ఆకు పసర్లు. అంతే. పాండే ఆ గాయాల బాధతోనే మరణిం

నాగ కనకదుర్గా బుక్ సెంటర్
రామచంద్రరావుపేట, ఏలూరు

చాడు. బుల్లెట్లు గాయాల్లోనే వుండి వుండటమే అందుకు కారణం కావచ్చు.

ఆటవిక గూడెంలో తిరగటానికి మాత్రం స్వేచ్ఛ లభించింది బహుగుణకి. విధిలేక దుర్భరమైన జీవితం గడప సాగాడు. సాటి మనుషులతో బాటే జీవిస్తున్నా వారితో మాట్లాడటానికి భాష తెలియదు. తన భాష వారికి అర్థం కాదు. ఆ గూడెంలో వున్నన్ని రోజులూ ఒంటరితనం ఫీలయ్యాడు బహుగుణ.

పాండేనుంచి స్వాధీన పర్చుకున్న వజ్రాలను మెరిసే రాళ్ళుగా మాత్రమే గుర్తించాడు గూడెం నాయకుడు. వాటి విలువ అతనికి తెలియదు. అందుకే వాటిని గూడెం లోని పదిమంది చిన్న ఆడపిల్లలకు ఒక్కొక్కరికీ ఆరు చొప్పున పంచేశాడు.

ఆ పదిమంది ఆడపిల్లలూ పదేళ్ళలోపు వయసువారే.

గూడెం మధ్యలో పెద్ద మట్టిచెట్టు వుండేది. పగలంతా ఆ మట్టిచెట్టుక్రింద చేరి ఆ మెరిసే రాళ్ళతో ఆడుకునే వారు ఆ పదిమంది ఆడపిల్లలూ.

ఆటలు పూర్తయ్యాక ఎవరి రాళ్ళను వారు జాగ్రత్తగా భద్రపరచుకునే వాళ్ళు.

బహుగుణ చివరికి ఓ రాత్రి తెగించాడు. ఓ గుడిసెలో దూరి, ఆదమరిచి నిద్రపోతున్న ఎనిమిదేళ్ళ బాలికను సమీపించాడు. ఆ పిల్ల తన వజ్రాలను తలకింద దాచుకొని నిద్ర పోతుంది.

బహుగుణ ఆ పిల్లను సమీపించి, వజ్రాలను తీసుకో బోయాడు. అతని ప్రయత్నం పూర్తిగా ఫలించలేదు. ఒక్క వజ్రం మాత్రమే చేజిక్కించుకో గలిగాడు.

ఇంతలో ఆ పిల్ల కళ్ళు తెరిచింది. వెంటనే గుడిసె కూలి పోయేలా కేకలు ప్రారంభించింది. బహులుగుణ పారి పోయాడు గుడిసెలోంచి. ఇహ అక్కడ వుండటం మంచిది కాదని, ప్రాణాలకు తెగించి, కాపలావాళ్ళ కళ్ళుగప్పి అతి కష్టంమీద గూడెంలోంచి బయటపడగలిగాడు.

అటు తర్వాత ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొని ఆ దీవి వదిలి, చిన్న డింగీలో కొంతదూరం ప్రయాణించాడు. అతని అదృష్టం బాగుండటంతో బొంబాయినుంచి టర్కీ వస్తున్న ప్యాసింజర్స్ షిప్ కాప్టన్ కంట్లో పడ్డాడు.

మీరు నలుగురూ ఇందాక చూసిన వజ్రం మరేదో కాదు. గూడెంలో ఆ వేళ ప్రాణాలకు తెగించి బహులుగుణ సంపాదించినదే ఇది. ఇలాంటి వజ్రాలే మరో యాభై తొమ్మిది ఆ గూడెంలోని ఆడపిల్లలవద్ద నిరుపయోగంగా వుంటున్నాయ్. మీరు నలుగురూ నా బాడీగార్డ్ బహు గుణతో కలిసి ఆ దీవి చేరుకోండి.

ప్రాణాలకు తెగించి ఆ వజ్రాలను సంపాదించండి. మొత్తం మీరు ఐదుగురు. ఒక్కొక్కరు పన్నెండు వజ్రాలు తీసుకోవచ్చు. మీ జీవితాలను ఆనందమయంగా మార్చుకోవచ్చు...'' మాటలు ఆపేసి హుక్కా పట్టటం ప్రారంభించాడు కైసర్ జమీల్.

''వజ్రాల్లో మీకు భాగం అవసరం లేదా?'' హఠాత్తుగా ప్రశ్నించింది బాతోరి.

చిన్నగా నవ్వాడు జమీల్. ''ఈ ఒక్క వజ్రం చాలు నాకు. ఇది పోను, తన వాటాక్రింద పదకొండు వజ్రాలు తీసుకోవటానికి అంగీకరించారు బహులుగుణ. మీ అభి ప్రాయం చెప్పండి.''

కైసర్ జమీల్ వంటి సహృదయులు ఈ భూమ్మీద ఎందరు వున్నారు? ఆలోచిస్తున్నాడు ట్రంబుల్.

కైసర్ జమీల్ నే చూస్తున్నాడు అన్సారీ ఆశ్చర్యంగా.

ఖయ్యాంకి అనుమానం కల్గింది_తన చెవులు సరిగా పని చెయ్యటం లేదేమోనని.

"ఓ.కె. సార్! అందరి తరఫున నేను చెబుతున్నాను. మేము ఆపరేషన్‌లో పాల్గొనటానికి ఇష్టపడుతున్నాం" చెప్పింది బాతోరి.

2

రెడ్ సీ జలాన్ని చీల్చుకుంటూ ముందుకు దూసుకెళ్తోంది బోట్.

రాత్రి తొమ్మిది గంటలు దాటి తొమ్మిది నిమిషాలైంది. వాతావరణం ప్రశాంతంగా వుంది. ఆకాశంలో నక్షత్రాలు ప్రశాంతంగా వెలుగుతున్నాయ్. చలిగాలి వుధృతం మాత్రం అధికంగానే వుంది.

వంతుల వారీ బోట్‌ని నడుపుతుండటంతో ప్రస్తుతం ఇంజన్ రూంలో బాతోరి వున్నది. మరొక్క గంట గడిస్తే ఆమెకు విశ్రాంతి ఇవ్వటానికి అన్సారి వెళ్తాడు.

కాబిన్‌లో కబుర్లు చెప్పుకుంటూ పేకాటలో మునిగి వున్నారు మగవాళ్ళు నలుగురూ.

కాలం చకచక దొర్లిపోతోంది.

పేకాటతో బాటు కబుర్లుకూడా ఆగటంలేదు.

"మిస్టర్ బహుగుణా!" హఠాత్తుగా పిలిచాడు ట్రంబుల్.

ఏమిటన్నట్లు చూశాడు బహుగుణ - ట్రంబుల్ కేసి.

"మనం గమ్యాన్ని ఎప్పుడు చేరుకుంటాము?"

"ఎటువంటి ప్రమాదాలు ఎదురు కాకుంటే మరో పది గంటల్లో ఆపరేషన్ ఐలెండ్‌ని చేరుకుంటాం. అంటే రేపు వుదయానికల్లా గమ్యాన్ని చేరుకోగలమన్నమాట!"

చిన్నగా దగ్గాడు ఖయ్యాం.

అందరూ అతనివైపు చూశారు.

ఖయ్యాం పెదవులు కదిలాయ్. "మిస్టర్ బహుగుణా! మీ బాస్ కైసర్ జమీల్ ఒక విచిత్రమైన వ్యక్తిలా వున్నాడు. ఆయనవంటి స్వార్థరహితులు భూమ్మీద ఎక్కడ చూసినా కన్పించరు. అఫ్‌కోర్స్ - నా కిప్పటికీ ఒక విషయం అర్థం కాలేదు."

"ఏమిటది?"

"అష్టకష్టాలు పడి ఒక వజ్రం సంపాదించగలిగావ్. ఎలాగో ఆ దీవినుంచి పారిపోయి రాగలిగావ్. తిరిగి మనం అదే చోటుకి వెళ్తున్నాం మిగిలిన యాభైతొమ్మిది వజ్రాల కోసం. అంతవరకు బాగానే వుంది. చేతికందిన వజ్రాన్ని తిరిగి నీకిచ్చాడు మీ బాస్. అది ప్రస్తుతం నీ ఆధీనంలోనే వుందని ఇక్కడున్నవారికందరికి తెల్సు. అతి విలువైన వజ్రం అది. దాని విలువ లక్ష ఈజిప్ట్ పౌండ్లని నిర్ణయింపబడింది. అధికార రీత్యా ఒక్క ఈజిప్ట్ పౌండ్ రెండున్నర అమెరికన్ డాలర్లకి సమానం..."

సిగరెట్ వెలిగించుకుని తిరిగి ప్రారంభించాడు ఖయ్యాం.

"అంత ఖరీదైన వజ్రాన్ని నీవు ఎందుకు దగ్గరుంచుకున్నావో నా కంతుబట్టడం లేదు. మీ బాస్ నిస్వార్థపరుడే అయివుండొచ్చు. అయినప్పటికీ; వజ్రాన్ని నీకిచ్చి పంపటం అవివేకం. నా అంచనా పొరపాటు కాకుంటే

ఏదో మోటివ్‌తో నీవు వజ్రాన్ని తీసుకొచ్చి వుండాలి! నా అంచనా పొరపాటు అయితే మీ బాస్‌తోబాటు నీవు కూడా ఫూల్ అని చెప్పటానికి సాహసిస్తున్నాను.''

సిగార్ వెలిగించుకుని, బలంగా దమ్ము లాగి పొగ పూర్తిగా మింగేశాడు బహుగుణ. "మా బాస్ మేధావి. ఆయన ప్రతి విషయాన్నీ పలు కోణాలనుంచి చూస్తూ తూణ్ణంగా ఆలోచిస్తారు. ఇహపోతే, నా సంగతి. నేను మేధావిని కాకపోయినా ఫూల్‌ని మాత్రం కాదు.

పోతే, వజ్రం సంగతి. ప్రిమెటివ్ కల్చర్స్‌లో ఆచారాలు, నమ్మకాలు, అలవాట్లు బహు విచిత్రంగా వుంటాయ్. మనం వెళ్తున్నది నాగరికత తెలియని బార్బేరియన్స్ మధ్యకు. ఎంతటి అనాగరికులో అంతటి క్రూరులు ఆటవికులు. ఎంతటి కఠిన హృదయులో అంతటి పిరికివాళ్ళు.

అనాగరికుల్ని కండబలంతో, ఆయుధాలతో కాకుండా బుద్ధిబలంతో, భయపెట్టగలిగితే ఆటుతర్వాత వారి మధ్య కొన్ని రోజులు జీవించాను కాబట్టి ఆ తెగవారి జీవన విధానం అలవాట్లు పూర్తిగా కాకున్నా కొంతవరకు తెల్సుకో గలిగాను.

చింగా జాతిలో నాయకుని మాటకు తిరుగులేదు. అతని ఆజ్ఞకు కట్టుబడి వుంటారు గూడెంలో ప్రజలందరూ. మనం ఎలాగైనా నాయకుణ్ణి భయపెట్టగలిగితే గూడెం మొత్తం మనకు దాసోహమంటుంది. అప్పుడు ఆడపిల్లల ఆధీనంలో నున్న వజ్రాలను స్వాధీనపర్చుకోవటం చాలా తేలిక.

మనం ఐలెండ్‌ని చేరుకున్న వెంటనే ముదట నాయ

మణ్ని కలుసుకోవాలి! మనవద్ద నున్న వజ్రాన్ని అతనికి చూపించి, దాన్ని ఆ దీవిలో పారెయ్యటానికి వచ్చామని, ఆ వజ్రం వున్న ప్రదేశంలో వర్షం ఏ దేశ్ళ వరకు కురవదని చెప్పాలి! ఇంకా అవసరమైనన్ని మాటలు చెప్పి అతన్ని భయపెట్టగలిగితే మనకక్కడ గుర్తింపు లభిస్తుంది. నాయకుని అభిమానం సంపాదించగలిగామంటే అటు తర్వాత కార్యక్రమం గురించి ఇపుడు ఆలోచించటం అనవసరం.''

కైసర్ జమీల్ బుర్ర ఏపాటిదో అర్థమైంది క్రూక్స్‌కి.

అన్సారి చేతికున్న వాచీలో టైం చూసుకున్నాడు. తను డ్రైవింగ్ డ్యూటీలో ప్రవేశించటానికి మరొక అర గంట వ్యవధి వున్నట్టు తెల్సుకున్నాడు.

''ఖయ్యాం!'' పిలిచాడు.

''యస్?''

''సముద్రపు దొంగలతో నీవు చాలా లోతుగా స్నేహం చేశావు కదా! వారి అడ్వెంచర్స్ అంటే నాకెంతో ఇష్టం. భూమ్మీద దొంగతనం వృత్తిగా తీసుకొని జీవించే వారికంటే సముద్రపు దొంగలు ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటూ వుంటారని నా అభిప్రాయం. ఆ వివరాలు నీకు ఎక్కువ తెల్సి వుంటాయ్. రెడ్ సీలో సముద్రపు దొంగల ముఠాలు మొత్తం ఎన్ని వున్నాయ్? వారి జీవన విధానం, అలవాట్లు గురించి తెల్సుకోవాలనుంది?''

''అడ్డు ప్రశ్నలు వెయ్యకుండా వినండి...'' అంటూ ప్రారంభించాడు ఖయ్యాం. అంతలో బోట్ ఆగిపోవటంతో అతను నోరు మూసుకున్నాడు.

''వాట్ హేపెండ్? బోట్ ఎందుకు ఆగింది?''

అరుస్తూ లేచాడు బహుళగుణ.

మరుక్షణంలో "ధన్..." మంటూ ఎక్కడో తుపాకి ప్రేలింది. ఆ చప్పుడు రెడ్ సీ గాలిలో ప్రతిధ్వనించింది కాసేపు.

వెంటనే ఇంజన్ రూంలోంచి బయటికి పరుగెత్తు కొచ్చింది బాతోరి.

"సముద్రపు దొంగలు మన బోట్‌ని చుట్టుముట్టారు" అందామె ఎగిసిపడే రొమ్ములతో.

3

చిన్న చిన్న డింగీల్లో ప్రయాణించి వచ్చిన సముద్రపు దొంగలు మోటర్‌బోట్‌లోకి ప్రవేశించారు తుపాకులు ప్రేలుస్తూ.

క్రూక్స్ బ్రిగేడ్ సైతం కాల్పులు ప్రారంభించింది.

"ధన్... ధన్... ధన్... ధన్..." జర్క్ ఇస్తూ ప్రేలుతున్నాయి రైఫిల్స్. హాహాకారాలు చేస్తూ సముద్రంలోకి విరుచుకు పడిపోతున్నారు దొంగలు. బోట్‌లోకి ప్రవేశించిన వారు కాక ఇంకా కొందరు డింగీల్లోనే వున్నారు.

"ధన్..." మంటూ ఏకకాలంలో నాలుగు తుపాకులు గర్జించాయ్. డెక్ మీదనుంచి ఫైరింగ్ జరుపుతున్న అన్సారీ గుండెల్లో రెండు బుల్లెట్లు జొరబడ్డాయ్. మిగిలిన రెండూ అతనికిరువైపులా భుజాలను రాసుకుంటూ గాల్లోకి దూసుకెళ్ళాయ్.

ఆఖరు అరుపు అరవలేకపోయాడు అన్సారీ. గన్ జార విడుస్తూ మొదలంటా నరికిన చెట్టులా వెనక్కు విరుచుకు పడిపోయాడు. క్షణాలమీద అతని భౌతిక దేహంనుండి ఎగిరి పోయింది జీవాత్మ.

"సవాటా!" భీకరంగా అరిచాడు ఖయ్యాం, ఒకతన్ని చూస్తూ.

ఆ కంఠాన్ని గుర్తించాడు సముద్రంపు దొంగల నాయకుడు సవాటా. "సర్దార్!" అన్నాడు ఆశ్చర్యంగా.

"భేవకూఫ్! మీ వాళ్ళను కాల్పులు విరమించమని చెప్పు!" సవాటా ముందుకొచ్చి నిల్చున్నాడు ఖయ్యాం.

వెంటనే అరబిక్ భాషలో ఏదో అరిచాడు సవాటా. మరునిముషంలో కాల్పులు నిల్చిపోయాయ్. తన సహచరులను కూడా కాల్పులు ఆపెయ్యవలసిందిగా ఆర్డించాడు ఖయ్యాం.

బోట్‌లో ఒక్కసారిగా నిశ్శబ్దం వ్యాపించింది.

కాబిన్‌లో ఒక ప్రక్కగా ఇద్దరు సముద్రపు దొంగలు, బహుగుణ మూలుగుతున్నారు గాయపడి వుండటంతో.

బహుగుణ ఎడమ తొడలో దూరింకొక బుల్లెట్. మరొక తూటా కుడి జబ్బలో జొరబడున్నది. గాయాల్లోంచి రక్తం నిశ్శబ్దంగా పొంగి పొరలి వస్తోంది. గాయపడని అతని కాలు, చేయి సైతం వణుకుతున్నాయ్. పళ్ళు బిగువున బాధ భరించాలని చూస్తున్నాడు. సాధ్యం కావటంలేదు. విధిలేక మూలుగుతూ బాధను భరిస్తున్నాడు.

సముద్రపు దొంగలు ఇద్దరూ తీవ్రంగా గాయపడున్నారు. ఒకడు చావు బ్రతుకుల మధ్య కొట్టుకుంటున్నాడు ఛాతీలో రెండు బుల్లెట్లు దూరి వుండటంతో. రెండోవాని డొక్కలో, మోకాలిక్రింద దూరి వున్నాయ్ తూటాలు. వాడి బాధ వర్ణణాతీతం.

"కుత్తే! నువ్వు ఎవరి బోట్ మీద దాడి చేశావో అర్థ

మైందా?" పళ్ళు బిగువున కోపాన్ని భరిస్తూ సవాటాని వురిమి చూశాడు ఖయ్యూం.

నెమ్మదిగా ఊపిరి పీల్చి ఒక్కసారిగా వదిలేశాడు సవాటా. "సర్దార్! మన మధ్య ఏడు సంవత్సరాలుగా సఖ్యత వుంది. ఒప్పుకుంటాను. కాని, ఇది మీ బోట్ అని నాకు తెలియదు. నిజం చెపుతున్నాను సర్దార్! తెలిసి, కావాలని దాడి[illegible] ముఝే మాఫ్ కర్నా సర్దార్!"

ఎగశ్వాస పీల్చి వదిలాడు ఖయ్యూం.

"అన్సారీ చచ్చాడు" అప్పుడే డెక్ మీదనుంచి పరుగెత్తుకొచ్చిన బాతోరి అరిచింది.

ఖయ్యూం కోపం రెట్టింపయ్యింది. "సవాటా! నా అనుచరుల్లో ఒకడు చచ్చిపోయాడు. మరొకతను గాయపడ్డాడు. ఇందుకు నీవు సంజాయిషీ ఇవ్వాలి!"

అప్పటి వరకు ఎలాగో కోపాన్ని అపుకో గలిగాడు సవాటా.

"సర్దార్! పోరాటాల్లో గాయపడటం, ప్రాణాలు పోవటం సహజం. నా అనుచరులు ఎందరు చచ్చారో తెలియదు. నా అంచనా పొరపాటు కాకుంటే కనీసం ఐదుగురైనా మరణించి వుండాలి! ఇహ గాయపడిన వారి సంగతి సరే సరి! ఇందుకు మీరు ఏం చెప్పగలరు? ఏం చెప్పలేరు సర్దార్! జరిగింది మర్చిపోదాం. అనుకోకుండా పొరపాటు జరిగింది. అందుకు చింతిస్తున్నాను. మన మధ్య నున్న స్నేహం చెదిరిపోవటం, అదే చోటులో శత్రుత్వం ఏర్పడటం నాకిష్టం లేదు. మీరు అనుమతిస్తే గాయపడిన నా అనుచరుల్ని తీసుకొని వెళ్ళిపోతాను."

రెండు క్షణాల్లో ఒక నిశ్చయానికొచ్చాడు ఖయ్యాం.

"ఆల్ రైట్... వెళ్ళు. మన స్నేహం చెడటం నాకూ ఇష్టం లేదని నీకు తెలుసు. గెట్టవుట్!"

శవాలను సముద్రంలోకి పారేసి, అనుచరులను తీసుకొని వెళ్ళిపోయాడు సహాటా.

అన్సారీ శవాన్ని సీ బరియల్ కి అప్పగించారు క్రూక్స్. మెడికల్ కిట్ నుండి సిరంజి, ఇంజక్షన్ బాటిల్స్, బాండేజ్ సామగ్రి, ఆపరేషన్ కి పనికివచ్చే సామానులు తీసింది బాతోరి.

బహుగుణ శరీరంలోంచి బుల్లెట్లు తీసివేయబడ్డాయ్.

బాండేజ్ చేయటం కూడా పూర్తయ్యింది.

శక్తి కోసం ఏవో కాప్సూల్స్ ఇవ్వబోయింది బాతోరి.

"వద్దు! విస్కీ ఇవ్వు" గొణికాడు బహుగుణ.

బదులు చెప్పకుండా విస్కీ బాటిల్ సీల్ ఓపెన్ చేసి బహుగుణ కందించింది బాతోరి.

మోటర్ బోట్ తిరిగి బయలుదేరింది.

4

మరుసటి రోజు వుదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ఆపరేషన్ ఐలెండ్ ని సమీపించింది మోటర్ బోట్.

బోట్ అలల తాకిడికి దూరంగా వెళ్ళిపోకుండా ఒడ్డునే వున్న కొబ్బరి చెట్లకు గట్టి తాళ్ళతో కట్టి, తీరం మీదకు దిగారు క్రూక్స్.

నలుగురి వద్దా ఆయుధాలతో బాటు సామానులు కూడా వున్నాయ్.

గాయాల బాధవల్ల సరిగా నడవలేకపోతున్నాడు బహుగుణ. గైడ్ గా అతనే ముందుకు వెళుతున్నాడు.

ట్రంబుల్, శాతోరి వెనుగ్గా కబుర్లు చెప్పుకుంటూ అడుగు లేస్తున్నారు.

ఖయ్యాం ఏదో ఆలోచిస్తూ బహుగుణని అనుసరిస్తున్నాడు.

పోను పోను అడవి దట్టంగా మారుతోంది. పక్షుల కిలకిలా రావాలు మృదుమధురంగా విన్పిస్తున్నాయ్. నీరెండ ఆహ్లాదకరంగా వుంది.

అరగంట సాగింది ప్రయాణం.

కాలిబాట వంపులు తిరుగుతూ పోతోంది. దానికిరు వైపులా ఆకాశాన్ని అందుకోవటానికన్నట్లు పెరిగున్న టేకు వృక్షాలు, చిరు శబ్దాలు వెలువరిస్తున్న వెదురు పొదలు, ఎర్రటి పూలతో కన్పిస్తున్న మోదుగు చెట్లు, ముళ్ళపొదలు, రాక్షసి కంప చెట్లు, శాఖోపశాఖలుగా విస్తరించి అరుదుగా కన్పిస్తున్న మర్రి వృక్షాలు... అడవి తల్లి అందాల్ని చూడటానికి ట్రూక్స్‌కి రెండు కళ్ళు చాలటం లేదు.

సూర్యుడు నడినెత్తికి వచ్చేవరకు సుఖంగా సాగింది ప్రయాణం. కంపాస్ వుండటంతో దారి తప్పే ప్రమాదం లేదని ట్రూక్స్‌కి తెలుసు. గైడ్‌లాగా వ్యవహరిస్తున్నాడు బహుగుణ.

ఆకలి బాధ మొదలైంది.

నీరు అయిపోయింది వారి దగ్గర.

"దాహంతో నాలుక పిడచగట్టుకుపోతూంది. మొదట మంచినీరు కావాలి!" అరిచింది శాతోరి అసహనంగా.

"ఈజీ బేబీ... ఈజీ!" బహుగుణ అన్నాడు. "ఆ మలుపు తిరిగితే చిన్న చెరువు ఎదురవుతుంది. దాహంతో

బాటు లంచ్ కూడా అక్కడే పూర్తి చేసుకోవచ్చు!''

ఎదురుగా కాలిబాట వంపు తిరుగుతూంది. రెండు నిము షాల్లో నలుగురూ ఆ మలుపుని సమీపించారు.

ఎదురుగా ఒకవైపు చిన్న చెరువు దర్శనమిచ్చింది. చెరువును ఆనుకొని అడవి కన్పిస్తోంది. చెరువులో నీరు స్వచ్ఛంగా, నిర్మలంగా కన్పిస్తోంది.

అందరూ మొదట దాహం తీర్చుకున్నారు.

''లంచ్ ఏర్పాట్లు మీలో ఎవరైనా చూడండి. నేను స్నానం చెయ్యాలి!'' ఎవ్వరి సమాధానంకోసం ఎదురు చూడకుండా చెరువులో దిగింది బాతోరి.

ఆమె వెనుకే నీటిలోకి వురికాడు ఖయ్యాం.

ట్రంబుల్, బహుగుణ లంచ్ ఏర్పాట్లలో మునిగారు.

అప్పటివరకు ఒడ్డునే తుంగలో విశ్రాంతి తీసుకుంటున్న మొసలి ఒకటి నిశ్శబ్దంగా చెరువులోకి జారింది. ఆ మొస లిని ఎవరూ గమనించలేదు.

మొలలోతు నీటిలో నిల్చుని స్నానం చేస్తోంది బాతోరి.

చెరువు లోపలికంటూ వెళ్ళి, తిరిగి వెనక్కి ఈతమీద వస్తున్నాడు ఖయ్యాం. ఫ్రీగా ఈత కొడుతుంటే హాయిగా వుందతనికి.

నీటిలోకి జారిన మొసలి తన బాధ్యతను మరువలేదు.

భయంకరంగా కేక పెట్టాడు ఖయ్యాం.

ఝల్లుమంది బాతోరి శరీరం. చటుక్కున తలెత్తి ముందుకు చూసిందామె. కొద్ది కొద్దిగా మునిగిపోతున్న ఖయ్యాం కన్పించాడు.

''ఏమిటి ఏమైంది?'' అరిచినట్టు అడిగింది బాతోరి.

"ఏదో నా పాదం పట్టుకొని లోనికి లాగుతోంది..."

సామానులు వదిలి అప్పటికే బహుగుణ, ట్రంబుల్ ఒడ్డుని సమీపించారు. ఇరువురి వద్దా రివాల్వర్లు వున్నాయ్. దాదాపు ఏభై గజాల దూరంలో చెరువు నీటిలో వుక్కిరి బిక్కిరి అవుతూ మునిగిపోవటానికి సిద్ధంగా వున్నాడు ఖయ్యాం.

"వాట్స్ ది మేటర్?" అరిచాడు ట్రంబుల్.

మరుక్షణంలో ఖయ్యాం శరీరం నీటి వుపరితలంమీద కన్పించకుండా అదృశ్యమైపోయింది.

చటుక్కున మొసలి జ్ఞాపకం వచ్చింది బాతోరికి.

కెవ్వున కేక వేసి ఒడ్డుకు పరుగెత్తి వచ్చేసిందామె.

"ఖయ్యాంని మొసలి పట్టుకుని వుండాలి!" అంది దడ దడ లాడే గుండెల్ని అదుపులో పెట్టుకోవాలని చూస్తూ.

నీటిలోకి గుచ్చి గుచ్చి చూశారు మగవాళ్ళు. ఏమీ కన్పించలేదు.

మొసలికి చిక్కిన మనిషి ఏమవుతాడో తెల్సి వుండటంతో అందరి గుండెలు బరువెక్కాయ్. అటు తర్వాత చెరువులోకి దిగే ఆలోచనైనా ఎవ్వరూ చెయ్యలేదు.

చకచక కుకింగ్ గొడవ పూర్తి చేసి, లంచ్ ముగించుకొని అక్కణ్నుంచి బయలుదేరారు. ఖయ్యాంని మొసలి భక్షించి వుంటుందని అందరూ ఎప్పుడో ఒక నిర్ణయానికి వచ్చేసి వున్నారు.

5

"జుఁయ్..." మంటూ తుమ్మెద ఝుంకారాలు వంటి ధ్వనులు ఆగకుండా విన్పిస్తున్నాయ్—ఆ పొదలోంచి.

ముందు నడుస్తున్న బహుగుణ ఆ పొదని సమీపించి

టక్కున ఆగిపోయాడు. కాలిబాట ప్రక్కనే వుందా పొద.
వెనుగ్గా ఏవో కబుర్లు చెప్పుకుంటూ అడుగులేస్తున్న ట్రంబుల్, బాతోరి అదిరిపడ్డారు-బహుగుణ కేకలు విని.

సామానులు జారవిడిచి చిందులు తొక్కుతున్నాడు బహుగుణ. తుమ్మెదలంత వున్న రాకాసి దోమలు బహుగుణ శరీరాన్ని కసి కసిగా కుడుతున్నాయ్. కొన్ని అతని ముఖంమీద వాలి ఆత్రంగా నెత్తురు పీల్చుకుంటున్నాయ్.
"ఇవి రాకాసి దోమలు. ముందుకు రాకండి. ప్రమాదం. ఇవి కుడితే బ్రతికి బయట పడటం కష్టం!" అంత బాధ లోనూ కేకలు మాని అరిచాడు బహుగుణ, నేల కొరుగుతూ.

ట్రంబుల్, బాతోరి వెనక్కు అడుగులేశారు. దోమలు అప్పటికింకా వారిని చూళ్ళేదు.

కొన్ని వందల దోమలు బహుగుణని బాధిస్తున్నాయ్. ఎడమ చేత్తో వాటిని తోలేస్తూ మూలుగుతున్నాడు బహుగుణ. అతని కుడిచేయి సామానులవైపు కదులుతోంది.

ట్రంబుల్, బాతోరి గుడ్లప్పగించి చూస్తున్నారు. ఏం చేయాలో వారికి తోచటంలేదు. ఒక చోట నిలువకుండా తుమ్మెదల్లా ఎగురుతున్న దోమల్ని రైఫిల్స్ ప్రేల్చి మట్టుబెట్టడం సాధ్యంకాదు. ఎన్నింటినని చంపగలరు? టార్గెట్ మిస్ అవుతుండటంతో ఫైరింగ్ వల్ల అమ్యూనియేషన్ వృధా కావటం తప్ప మరొక ప్రయోజనం వుండదని వారికి అర్థమైంది.

దోమలు పొదవైపు పారిపోతున్నట్లు నటిస్తూ తిరిగి బహుగుణవైపు వచ్చి, అతని శరీరాన్ని తూట్లు పొడుస్తున్నాయ్. భయంకరమైన ఆ బాధ భరించలేకపోతున్నా

డతను. భీకరంగా మూలుగుతూనే చేతికందిన బేగ్ జిప్ లాగి, విస్కీ బాటిల్ తీశాడు. షర్ట్‌ని ఒంటినుంచి తప్పించేసి, విస్కీతో తడిపాడు. తడిసిన షర్ట్‌ని అగ్గిపుల్ల గీసి వెలిగించాడు.

భగ్గున అంటుకొంది షర్ట్.

మండుతున్న షర్ట్‌ని ఓ ఎండుపుల్లమీద పడేసుకొని, అతికష్టంమీద లేచి నిలబడ్డాడు బహుగుణ.

మంటని చూసి వెనక్కు తగ్గాయ్ దోమలు. నిమిషంలో దోమలన్నీ ఎప్పటిలాగే తమ నివాసస్థలమైన పొదని ఆశ్రయించాయి.

వెనక్కు అడుగులేస్తూ తూలి పడిపోయాడు బహుగుణ. అతని శరీరం మిగిలిన ఇద్దరు చూస్తుండగానే ఆకాశం రంగుని సంతరించుకొంది. మండుతున్న షర్ట్ అతని ప్రక్కనే పడివున్నది.

ట్రంబుల్ ముందుకు పరుగెత్తాడు. మండుతున్న షర్ట్‌ని ఎడమచేత్తో ఎత్తి దూరంగా పారేశాడు.

"మిస్టర్ బహుగుణా!" పిలిచాడు అతని ప్రక్కనే మోకాళ్ళమీద కూర్చుని. బాతోరి సైతం అతని ప్రక్కకొచ్చి నిల్చొంది.

"ఊఁ!"

"రాకాసి దోమల గురించి నాకు తెల్సింది బహుతక్కువ. నీకు ఎటువంటి మందులు వాడాలి. టెల్ మిక్విక్!"

నేలమీదున్న తలను అటు యిటు కదిలించాడు బహుగుణ. "ఇహ నన్ను ఈ సృష్టిలోని ఏ శక్తీ బ్రతికించలేదు. నా కోసం చింతించకండి. ఇవి సాధారణమైన దోమలు కావు. అడవి ఏనుగులు సైతం వీటికి చిక్కి ప్రాణాలతో

బయట పళ్ళెవు. వీటి బెడద కీన్యా అడవులలో ఎక్కువ. ఈ దీవిలో ఇవి వున్నట్టు నాకింతవరకు తెలి... య...దు..."

మాట్లాడలేకపోతున్నాడు బహుగుణ. శ్వాసక్రియ అతి కష్టంమీద జరుపుతున్నాడు. ముఖం గుమ్మడి కాయలా ఉబ్బిపోయి వుంది అప్పటికే. చేతులు ఏనుగు పాదాల లావు ఉబ్బి భీకరంగా కన్పిస్తున్నాయ్.

"ఇహ నేను బ్రతకను. దోమలు చేసిన గాయాలవల్ల కలుగుతున్న బాధను భరించలేకపోతున్నాను. దయచేసి నన్ను చంపి ముందుకు వెళ్ళండి. దోమలు వున్న పొద ప్రక్కనుంచి వెళ్ళకుండా మీరైనా జాగ్రత్తపడండి."

"నో... నిన్ను బ్రతికించుకుంటాము" అర్చింది బాతోరి.

"అది మీ శక్తికి మించిన పని" పాంటు జేబులోకి అతి ప్రయత్నంమీద చేతి వ్రేళ్ళను పోనిచ్చి, సిగరెట్ పాకెట్ సైజులో నున్న వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్‌ని తీసి నేలమీద వుంచాడు బహుగుణ.

"ఈ ట్రాన్స్‌మిటర్‌ని తీసుకొని మీవద్ద వుంచుకోండి. అవసరమైతే మిస్టర్ కైసర్‌జమీల్‌ని 33.005 వేవ్ లెంగ్త్ మీద కాంటాక్ట్ చెయ్యండి. గు... డ్... బై..."

బహుగుణ తల ప్రక్కకు వాలిపోయింది.

అతి భయంకరంగా కన్పిస్తున్న శవాన్ని ఎక్కువసేపు చూళ్ళేక తల తిప్పేసుకుంది బాతోరి. శవానికి అంత్యక్రియలు గావించే ధైర్యం సైతం బ్రతుకున్నవారికి లేకపోయింది.

బాతోరి నేలమీదున్న ట్రాన్స్‌మీటర్ తీసుకొని, శవం ప్రక్కనే నిలబడున్న ట్రంబుల్ చేయి అందుకొని దూరంగా లాక్కుపోయింది.

"మనం త్వరగా ఈ ప్రదేశంనుంచి వెళ్ళాలి! లేకుంటే బహుశుణ కంటే హీనంగా చస్తాం."

"గమ్యం ఇంక ఎంత దూరం ఉంది?"

మేప్ తీసి చూసింది బాతోరి. ఐదు నిమిషాల తర్వాత హుషారుగా తలెత్తింది. "డార్లింగ్! ఉయార్ లక్కీ. మనం గమ్యానికి చేరువులో వున్నాం. మరో రెండు మైళ్ళు ప్రయాణించామంటే చింబా గూడెం చేరుకున్నట్లే."

ఒళ్ళు విరుచుకొని, అవసరమైన సామానులు మాత్రం తీసుకున్నాడు ట్రంబుల్.

బాతోరి బహుశుణ శవాన్ని సమీపించింది. శవం ముఖంలోకి చూసే ధైర్యంలేక నేల చూపులు చూస్తూ పాంటు జేబుల్లో తడిమి, చిన్న ప్లాస్టిక్ బాక్స్‌ని తీసింది. దాని లోపలున్న వజ్రాన్ని పరీక్షించి, తిరిగి బాక్స్‌లో పడేసి, బాక్స్‌ని వక్షోజాల మధ్యకు జారవిడిచింది.

అడవికి అడ్డంపడి కొంత దూరం ప్రయాణించి, పది నిమిషాల తర్వాత తిరిగి కాలిబాటను చేరుకున్నారు ఇరువురూ.

ఎదురుగా చిన్న వాగు ప్రత్యక్షమైంది.

వాగు కిరువైపులా ఏవో వృక్షాలు ఎత్తుగా పెరిగి వున్నాయే. అవి ఏజాతి వృక్షాలో ట్రంబుల్‌కి గాని, బాతోరీకిగాని అర్థం కాలేదు.

ఇద్దరూ వాగును సమీపించారు. వారి దృష్టిలో వాగు కట్టుప్రక్కన చెట్లనీడల్లో ఎగురుతున్న ఆకారాలు పడ్డాయ్.

"ఉయార్..."

"వెరీ లక్కీ" బాతోరి మాటల్ని పూర్తిచేశాడు ట్రంబుల్.

6

ట్రాన్స్‌మిటర్‌ని యాక్టివేట్ చేసింది బాతోరి.

"ఆపరేషన్ ఐలెండ్ రిపోర్టింగ్...ఆపరేషన్ ఐలెండ్ రిపోర్టింగ్..." అంది నాలుగు సార్లు.

"కైసర్ జమీల్ రిసీవింగ్. గో ఎహెడ్."

"మిస్టర్ జమీల్! ఆపరేషన్ సక్సెస్ కాబోతున్నది. మనకు కావల్సిన వజ్రాలతో 'చింబా' గూడెం ఆడపిల్లలు మాకు ఒంటరిగా చిక్కారు. గూడెం తూర్పుదిక్కున వున్న వాగు ఒడ్డునే పదిమంది ఆడపిల్లలూ వజ్రాలతో ఆడుకుంటున్నారు. వారిని మభ్యపెట్టి వజ్రాలు కాజెయ్యటం పెద్ద కష్టంకాదు. కాని..." ఆగింది.

"కాని?" అడిగాడు.

"వజ్రాలు తీసుకొని మేము తిరిగి ప్రాణాలతో కైరో చేరుకోలేము."

"వాడు యు మీన్?"

"యస్..." అంటూ అప్పటివరకు ఎదురైన ప్రమాదాల్ని గురించి చెప్పి, మృత్యువు ఎవరెవర్ని ఏయే విధంగా కబళించిందో వివరించింది బాతోరి.

"ఓ మై గుడ్‌నెస్! ప్రస్తుతం ట్రంబుల్, నీవు మాత్రమే జీవించి వున్నారన్న మాట?"

"అన్నమాట కాదు. ఉన్నమాటే అది."

"ఇట్సాల్ రైట్. నా సహాయం మీకు ఏవిధంగా అందాలో చెప్పు."

రెండు క్షణాలు మౌనంగా వుండిపోయింది బాతోరి.

"మిస్టర్ జమీల్! అరవై వజ్రాల్లో సగం మీరు తీసు
కతప్పదు. మిగిలిన వజ్రాలను నేను, ట్రంబుల్ పంచు
ంటాం. దయచేసి ఒక హెలికాప్టర్ తీసుకురండి.
స్తుతం మేము గూడానికి సమీపంలో వున్నాం. అంటే
మున్న ప్రాంతానికి చింబాగూడెం నాలుగు ఫర్లాంగుల
ంరంలో వుంటుంది. కొండ వాలున వుందేమో...గూడెం
ుకు బాగా కన్పిస్తోంది.

మరొక సంగతి ఇక్కడ ఓ చిన్న వాగువుంది. ఇంకా
గు కివతలే వున్నాం. మీరు హెలికాప్టర్‌లో వస్తే
గుకివతలే లాండ్ గావాలి! శాఖోపశాఖలుగా విస్త
మన్న గొప్ప మర్రివృక్షం ఒకటుంది యిక్కడ. ఇది
త గొప్ప వృక్షమంటే దీన్ని ఒకసారి చూసిన వ్యక్తి
తంలో మర్చిపోలేడు. మేము వజ్రాలు చేజిక్కించు
న్నాక యిక్కడున్న మర్రివృక్షం దగ్గర వుంటాం.
రాకకోసం ఎదురు చూస్తుంటాం ఓవర్!"

సమాధానం కోసం ఎదురు చూడకుండా సర్క్యూట్
క్ చేసింది బాతోరి. ట్రాన్స్‌మీటర్‌ని భద్రపర్చుకొని,
ల్వర్‌లో బుల్లెట్లు సరిచూసుకోసాగింది.

మర్రిచెట్టుక్రింద వున్నారు బాతోరి, ట్రంబుల్. దడ
కొట్టుకుంటున్నాయ్ యిరువురి గుండెలూ.

రైఫిల్స్, ఆహారపదార్థాలున్న బేగ్‌లు, మిగిలిన కొద్ది
పి లగేజి చెట్టుతొర్రలోకి చేరవేశాడు ట్రంబుల్.
నూ చిన్న ఆటోమేటిక్ మాత్రం తీసుకున్నాడు.

సూర్యుడు పడమరవైపు తిరిగివున్నాడు. ఆకాశంలో
ంపు, నలుపు మేఘాలు అధికంగా కదులుతుండటంతో

ఎండ వేడిమి తెలియటం లేదు. అసలు సూర్యుడే కన్పిం చటంలేదు. మేఘాల చాటున కప్పబడిపోయాడు.

అది వేసవికాలం. వాగులో నీరు అధికంగా లేదు. అక్కడక్కడ కన్పిస్తున్న చిన్నచిన్న గుంటల్లో కొద్ది పాటి నీరు కన్పిస్తోంది. మిగిలిన వాగు మొత్తం ఎండిపోయి వుంది.

"చింబాజాతి ఆడపిల్లలు గూడేన్ని వదిలి యింతదూరం రావటం నిజంగా మన అదృష్టమే. లెట్స్ స్టార్ట్" బాత్‌రి చేయి అందుకొని వాగులోకి దూకాడు ట్రంబుల్.

శబ్దం చెయ్యకుండా వాగుని దాటి, అవలి ఒడ్డు చేరు కున్నారు యిద్దరూ. ఓ పొదచాటున నక్కి, పరిసరాల్ని మర్చిపోయి ఆడుకుంటున్న చింబాజాతి ఆడపిల్లల్ని గమ నించారు.

మొత్తం పదిమంది ఆడపిల్లలు. హుషారుగా గెంతు తున్నారు ఎర్రమట్టిలో. కొందరు నేలమీద కూర్చొని తమ వస్త్రాలను పదేపదే లెక్కించుకుంటున్నారు. మూడొంతులు నగ్నంగా నున్నవారి శరీరాలు నల్లగా మెరుస్తున్నాయ్. ఏదో జంతుచర్మం మొలచుట్టూ చుట్టు కొని వున్నారు. అంతకిమించి ఆ అమాయిక బాలికల శరీ రాలమీద ఎటువంటి ఆచ్ఛాదనా లేదు. అందరూ పదేళ్ళ లోపు వయసువారే.

పెద్ద జువ్విచెట్టు వుందక్కడ. దాని క్రింద ఆటల్లో మునిగివున్నారు అమ్మాయిలు. గాలి నెమ్మదిగా వీస్తోంది.

తైలసంస్కారం ఎరగని జుట్టు కళ్ళకి అడ్డం పడు తూంటే విసుగ్గా ఎడమచేత్తో వెనక్కు నెట్టుకుంటూ

ట్రంబుల్, బాతోరివున్న పొద దగ్గరగా వచ్చింకొక అమ్మాయి.

బాతోరి, ట్రంబుల్ ఊపిరిబిగించారు.

ఒంటరిగా యిటువైపు వచ్చిన ఆ పిల్ల ఒంగి, పొద మొదల్లో నేలమీద పడున్న గులకరాళ్ళు ఏరుకోవటం ప్రారంభించింది. గచ్చకాయలంత వున్న గులకరాళ్ళు మాత్రం ఏరుకుంటుంది.

బాతోరి చెవిలో ఏదో చెప్పాడు ట్రంబుల్.

అంగీకార సూచకంగా తలూపింది బాతోరి. వెంటనే శబ్దం రాకుండా యిటువైపువచ్చి, ఆపిల్ల వెనక్కు చేరింది.

తనవెనుక ఎవరో నిలబడున్నారని తెలియదు చింబా గూడెం అమ్మాయికి.

బాతోరి చేయి గాల్లోకి లేచింది. వెంటనే అది విసురుగావచ్చి ఆపిల్ల మెడను తాకింది.

కీచుమంటూ చిన్నగా అరిచి, అలాగే బోర్లా పడిపోయిందా పిల్ల-స్పృహ తప్పి.

బాతోరి చకచక ఆపిల్ల ఎడమ గుప్పిట తెరిచి చూసింది. ఆరు వజ్రాలు కన్పించాయ్. ఆత్రంగా వజ్రాలను తీసుకొని, పొదను చుట్టుకుని, ట్రంబుల్ వద్ద కెళ్ళింది.

తమ వద్దనున్న వజ్రాన్నికూడా కలిపి, జాగ్రత్తగా వాటిని పరీక్షించారు ఇద్దరూ. రెండు నిమిషాల తర్వాత తృప్తిగా తలలు పంకించారు.

"డార్లింగ్! మిగిలిన వజ్రాలను ఎలా సంపాదించటం?" బాతోరి అడిగింది.

"అదే ఆలోచిస్తున్నాను. మనవద్ద సైలెన్సర్స్ లేవు.

ఉండివుంటే అందరినీ కాల్చిపారేసి, సులభంగా వజ్రాలను స్వాధీనపర్చుకునే వాళ్ళం. రివాల్వర్స్ పేల్చామంటే ఆ శబ్దం గూడెం ప్రాంతాలకు విన్పించవచ్చు

ఒక్కరు, ఇద్దరు కాదు. తొమ్మిది మంది ఆడపిల్లలు. అందరికీ ఒకేసారి స్పృహ తప్పించలేము. మనకు చిక్కకుండా ఇద్దరు ముగ్గురైనా పారిపోవటం ఖాయం. ఒక్క ఆడపిల్ల అయినా పారిపోకూడదు. పారిపోతే దానివల్ల మనకు రెండు నష్టాలున్నాయ్. మొదటిది ఎందరు ఆడపిల్లలు పారిపోతే అన్ని వజ్రాలు తగ్గుతాయ్.

రెండు పారిపోయిన అమ్మాయిలు గూడెం చేరితే క్షణాలమీద పెద్దవాళ్ళను వెంటబెట్టుకుని వచ్చేస్తారు."

"అయితే ఏం చేద్దామంటావ్?"

"దుస్తులు విప్పేసుకో..."

"యూ డర్టీ..."

"ష్! చెప్పేది విను..." అంటూ బాతోరి చెవిలో మెల్లగా ఏదో చెప్పాడు ట్రంబుల్.

"ఓ.కె!" నవ్వింది బాతోరి. మరు నిమిషంలో ఆమె శరీరం మీదనుంచి దుస్తులు వేరయ్యాయ్. ఇంతలో వాగు కటువైపు వెళ్ళి, చెట్టు తొర్రలోంచి ఏవో కొన్ని వస్తువులు తీసుకొని వచ్చాడు ట్రంబుల్.

పూర్తి నగ్నంగా నున్న బాతోరీని చూడగానే అతని ముఖంలో రంగులు మారాయ్.

"స్టన్నింగ్ బ్యూటీ" గొణిగాడు.

అతని చెంపమీద చిన్నగా ఓ దెబ్బ వేసిందామె. "ఈ అందం శాశ్వతంగా నీ సొంతమే కాబోతున్నది కదా! కర్తవ్యం మర్చి ప్రవర్తించక!"

"ఓ. కె!...ఓ. కె!" చిన్న తువ్వాలును బాతోరి మొలకు చుట్టాడు ట్రంబుల్. నల్లటి రంగుని తువ్వాలుకి, బాతోరి ఒంటికి పులిమాడు. ఆమె కురుల్ని అస్తవ్యస్తంగా చెరిపేశాడు. ఓసారి ఆమెను పైనుంచి క్రిందకు పరీక్షించి చూసి, తృప్తిగా తలపంకించాడు.

"గుడ్! ప్రస్తుతం నీవు చింబా గూడెం స్త్రీలాగే వున్నావ్. ఇహ వెళ్ళు!" అన్నాడు నవ్వి.

నెమ్మదిగా పొద చాటునుంచి యివతలికి వచ్చింది బాతోరి.

7

ఆడపిల్లలు బాతోరీని వింతగా చూశారు. తమ గూడెం స్త్రీలాగే వున్నా; ఆమెను గూడెంలో ఎప్పుడూ చూడక పోవడటంతో ఆశ్చర్యంగా వుంది వారికి.

అందరినీ తన దగ్గరగా రమ్మని సైగ చేసి, జువ్విచెట్టు క్రింద చతికిలబడింది బాతోరి.

ఆడపిల్లలు అందరూ ఆమె చుట్టూ మూగిపోయారు. మొత్తం తొమ్మండుగురు.

బొడ్డులోంచి చిన్న గుడ్డసంచీ తీసింది బాతోరి. సంచీ లోంచి వజ్రాలు తీసుకొని, ఒక్కో ఆడపిల్లకు ఒక్కో వజ్రాన్ని యిచ్చింది.

బాతోరి అంటే భయంపోయింది అమ్మాయిలకు. ఒక పిల్ల తమభాషలో ఏదో అన్నది బాతోరీని చూసి నవ్వుతూ.

"నువ్వు ఏదో అన్నావ్ తల్లీ! దాన్ని అర్థం చేసుకో టానికి నాకీ జన్మ చాలదు. అయాం వెరీ సారీ!" ఆ పిల్లనే చూస్తూ నవ్వుతూ మాట్లాడింది బాతోరి.

నలుగురు పిల్లలు బాతోరి ఎదురుగా కూర్చున్నారు. వారిలో యిద్దరు తమ భాషలో ఏదో అడిగారు.

బదులు చెప్పలేదు బాతోరి. చెప్పటానికి ఆమెకు ఆ భాష అర్థమైతే కదా! తను తీసుకొచ్చిన కాగితం పొట్లం విప్పింది తలాంచుకొని. ఆపొట్లంలో బిస్కట్లు వున్నాయ్. నాలుగు బిస్కట్లు.

పిల్లలు ఆసక్తిగా చూస్తున్నారు.

బాతోరి పిల్లల్ని చూస్తూ నాలుగు బిస్కట్లూ తినేసింది.

ఆడపిల్లలు ఆశగా బాతోరిని చూశారు. బాతోరి తిన్న బిస్కట్స్‌ని ఎండబెట్టిన అడవిదున్న మాంసం ముక్కలుగా వారు వూహించుకున్నారు.

మరొక చిన్న పొట్లం విప్పింది బాతోరి. దానిలో మరికొన్ని బిస్కట్లు వున్నాయ్. నవ్వుతూ బిస్కట్లు తొమ్మండుగురికీ పంచింది.

ఆత్రంగా అందుకున్నారు ఆడపిల్లలు. కసకస నమిలి మింగేశారు బిస్కట్స్‌ని. వాటి రుచి వారికి అసంతృప్తినే కలిగించింది.

బాతోరి యింకా బిస్కట్స్ తీస్తుందేమోనని ఆశగా చూస్తుండిపోయారు.

"బిస్కట్స్ యిహ లేవు. నేను తిన్న నాలుగు బిస్కట్స్‌లో తప్ప మిగిలిన వాటిల్లో మత్తుమందు కలపబడింది. అందరూ నిశ్చితంగా స్పృహ కోల్పోండి. మీ వద్దనున్న వజ్రాలు తప్ప, మీ ప్రాణాలు నాకు అవసరం లేదు" చెప్పింది బాతోరి ఆడపిల్లల్ని మార్చి మార్చి చూస్తూ.

ఆమె మాటలు ఆ పిల్లలకు అర్థం కాలేదు.

ఇద్దరు అప్పటికే అవులిస్తూ వెనక్కి వాలిపోయి కళ్ళు మూసుకున్నారు. మరో ఐదునిమిషాలలో మిగిలిన వారికి కూడా స్పృహపోయింది.

భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పుకొని, చకచక ఏక్షన్‌లోకి దిగింది బాతోరి. స్పృహతప్పిపడున్న ఆడపిల్లల దగ్గరున్న వజ్రాలు స్వాధీనపర్చుకుంది ఐదు నిమిషాల్లో.

మొత్తం వజ్రాలు లెక్కించింది.

అరవై వజ్రాలు.

అప్పుడే గూడెంవైపునుంచి యిద్దరు చింబాజాతి స్త్రీలు ఏవో కబుర్లు చెప్పుకుంటూ జువ్విచెట్టు వైపు వస్తున్నారు.

వారివద్ద బరిసెలు వున్నాయ్. మొలలచుట్టూ జింక చర్మాలు అలంకరించుకొనివున్నారు. వక్షోజాల మీద ఎటువంటి అడ్డూ లేదు. అడవిపూల దండలు మెడలో వేసుకొని, అలాంటి దండలనే జబ్బలకు చుట్టుకొనున్నారు. పొడవాటి వెంట్రుకల్ని వెనక్కి విరబోసుకొని అడవి దెయ్యాల్లా అతిభయంకరంగా కన్పిస్తున్నారు. నల్లటి వారి శరీరాలు తారుని గుర్తుకు తెప్పిస్తున్నాయ్.

ఆ స్త్రీల దృష్టిలో తను పడటం మంచిది కాదనుకుంది బాతోరి. చెంగున ఎగిరిదూకి, ట్రంబుల్ వున్న పొద వైపు పరుగుతీసింది.

అయినా ఆటవిక స్త్రీలు బాతోరీని గమనించారు. గమనించి, వెంటనే ఆ పరిసర ప్రాంతాలు దద్దరిల్లేలా కేకలు పెడుతూ బరిసెలు ఎత్తిపట్టుకొని ముందుకు పరుగెత్తి వచ్చారు.

ట్రంబుల్ ని కల్సుకుంది బాతోరి. "లెట్స్ గో! ఆటవిక స్త్రీలు నన్ను చూసి తరుముకొస్తున్నారు" అంది గాబరాగా.

"వజ్రాలు..."

"చిక్కాయ్. హరియప్."

పడుతూ, లేస్తూ వాగు దాటి, మర్రిచెట్టు తొర్రలోకి చేరుకునేశారు ట్రంబుల్, బాతోరి. ఆటవిక స్త్రీల కేకలు యింకా విన్పిస్తూనేవున్నాయ్.

వజ్రాలను ట్రంబుల్ చేతి కిచ్చింది బాతోరి. "డార్లింగ్! మనం ప్రాణాలతో ఈ దీవి నుంచి బయట పడగల మంటావా?"

వజ్రాలను లెక్కించి, భద్రపర్చుకున్నాడు ట్రంబుల్. "బేలవు కాదు నీవు. అమాయకురాలవు అంతకంటే కాదు. ఆత్మవిశ్వాసాన్ని వదలక! భగవంతుడు మనకు ద్రోహం చెయ్యడు. మొదట దుస్తులు వేసుకో!"

బదులు చెప్పకుండా దుస్తులు ధరించింది బాతోరి.

ఆయుధాలు రెడీగా పట్టుకొని తొర్రలోనే కూర్చున్నారు ఇద్దరూ. ఎటువంటి ప్రమాదాన్ని ఎదుర్కోవటానికైనా సిద్ధపడిన వ్యక్తుల్లా కన్పిస్తున్నారు ఇరువురూ.

క్షణాలు భారంగా కదులుతున్నాయ్.

వాగు కవతల జువ్వి చెట్టు ప్రాంతంలో కేకలు, అరుపులు పోను పోను అధికమౌతున్నాయ్.

8

దినకరుడు పడమర దిశన గూటికి చేరుకున్నాడు.

అప్పటికే 'చింబా' గూడెం ప్రజలు మర్రిచెట్టు చుట్టు ప్రక్కలున్న పొదల్ని రెండుసార్లు గాలించి వున్నారు.

మర్రి చెట్టును ఆ తెగవారు ఆరాధిస్తారు. అందుకే శారోరి, ట్రంబుల్ దాపున్నున్న చెట్టుని చూడగానే భక్తిగా నమస్కరించి, ముందుకు సాగిపొయ్యారేగాని, మరోక ఆలోచన చెయ్యలేదు వారు.

భాస్కరుడు పడమటి కొండల చాటుకు చేరుకున్న మరు నిమిషంలో మర్రిచెట్టుకి ఏభై గజాలదూరంలో సమ తలంగా నున్న చిన్న మైదానం వంటి ప్రదేశంలో లాండ్ అయ్యింది ఓ హెలికాప్టర్.

ఇంజన్ ఆఫ్ చేసి హెలికాప్టర్ లోంచి క్రిందకు దిగాడు కైసర్ జమీల్.

ట్రంబుల్, శారోరి తొర్రలోంచి బయటపడి, హెలి కాప్టర్ వైపు పరుగెత్తారు.

"వాట్సది మేటర్?" అడిగాడు జమీల్.

"ఆపరేషన్ సక్సెస్!" శారోరి అన్నది. "మిస్టర్ జమీల్! మీరు సమయానికి వచ్చినందుకు నా కెంతో ఆనందంగా వుంది. లేకుంటే ఆటవికులకు చిక్కి మేము దిక్కుమాలిన చావు చచ్చి వుండేవాళ్ళం."

"ఆటవికుల్ని ఎలాగో తప్పించుకొన్నా, అడవి ప్రయాణంలో నైనా మృత్యువు మమ్మల్ని తప్పక వరించి వుండేది. డర్టీ జంగిల్!" ట్రంబుల్ చెప్పసాగాడు.

"మిస్టర్ కైసర్ జమీల్! మీరు చాలా త్వరగా వచ్చేశారు. అందుకు నా కెంతో ఆనందంగా ఉంది. మీకు కృతజ్ఞతలు ఎలా చెప్పాలో వాలో అర్థం కావటం లేదు."

మందహాసం చేశాడు కైలాస్ జమీల్. "శారోరి పంపిన వైర్‌లెస్ మెస్సేజ్ అందిన సమయానికి నేను

పోర్ట్ సుడాన్‌లో వున్నాను. అందుకే ఇంత త్వరగా రాగలిగాను. ఇహపోతే, నాకు మీరు కృతజ్ఞతలు చెప్ప వలసిన అవసరం లేదు. ఎందుకంటే మీ రిద్దరూ చావ బోతున్నారు" మాటలు ఆపేసి, చటుక్కున కోటు జేబు లోంచి 9 ఎం. ఎం. వాల్తరు పెరాబెలూమ్ ఆటోమేటిక్ తీశాడు.

అదిరిపడ్డారు ట్రంబుల్, బాతోరి.

"యూ...యూ...మమ్మల్ని చంపుతావా? ఎందుకు?" అరిచింది బాతోరి ఒళ్ళు తెలియని కోపంతో.

రాతి విగ్రహంలా నిలబడున్నాడు ట్రంబుల్. కన్నా ర్పకుండా జమీల్‌నే చూస్తున్నాడు.

జమీల్ పెదవులు కదిలాయ్. "చావబోతున్న మీ సందేహాలను తీర్చడానికి నేను సిద్ధంగా వున్నాను. వినండి. నాకు ధనం మీద వ్యామోహం అధికం. అతి విలువైన ఆ వజ్రాలు నాకు మాత్రమే దక్కాలి! వాటిల్లో మరొకరికి వాటా పంచడానికి నేను సిద్ధంగా లేను. మర్యాదగా వజ్రాలను నా స్వాధీనం చెయ్యండి, సులభమైన చావుని ప్రసాదిస్తాను."

"యూ బ్లడీ..." మాటల కోసం తడుముకుంటోంది బాతోరి.

ఇంతలో అటుగా వచ్చిన ఒక ఆటవికుడు ఏవో అరిచి తన చేతిలోని బరిశెను కైసర్ జమీల్ గుండెలకు గురి చూసి బలంగా విసిరాడు.

అంతే! క్షణంలో జమీల్ గుండెల్లో దూరి రెండో వైపునుంచి బయటపడింది బరిశె కొస. గుడ్లు తేలేసి వెనక్కు పడ్డాడు జమీల్.

'తోరి, ట్రంబుల్ హడలిపోయారు.

డి అరుపులు విని మరో ముగ్గురు ఆటవికులు అటు పరుగెత్తుకు రాసాగారు.

ంబుల్, బాతోరి చేయి అందుకొని హెలికాప్టర్ పరుగెత్తసాగాడు. ఆటవికులు గురిచూసి బల్లాలు ను కాని, ఎక్కువ దూరంలో వుండటం వలన అవి తగలలేదు.

ంబుల్, బాతోరి హెలికాప్టర్‌ను చేరారు.

రంగా ఆటవికుల కోలాహలం విన్పించసాగింది.

కో నిమిషంలో హెలికాప్టర్ పైకిలేచి, ఈజిప్టు సాగిపోయింది.

—: ఐపోయింది :—